

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన పార్టీ రాష్ట్ర నాయకుడు గాదె కవితానరేందర్‌రెడ్డి, ఇతర నాయకులు నలపరాజు రమేశ్, నవీన్‌గౌడ్, కృష్ణ

## కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు

బీబీనగర్, ఏప్రిల్ 19 : కేటీఆర్‌ను శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గాదె కవితానరేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

సంస్థాన్ నారాయణపురం : బీఆర్ఎస్‌వీ, బీఆర్ఎస్‌వై ఆధ్వర్యంలో వేములకొండ గుట్ట నుంచి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు చేసిన పాదయాత్ర ముగిసిన నేపథ్యంలో బీఆర్ఎస్‌వీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు నలపరాజు రమేశ్ శనివారం కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఆయన్ను అభినందించారు.

వలిగొండ : బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూర్గు నవీన్ గౌడ్, బీఆర్ఎస్‌వై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లమాల కృష్ణ కేటీఆర్‌ను కలిశారు.

## 'బీఆర్ఎస్‌వీ పాదయాత్ర అభినందనీయం'

యాదగిరిగుట్ట, ఏప్రిల్19 : మండుటెండను సైతం లెక్కచేయకుండా బీఆర్ఎస్‌వీ పాదయాత్ర చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించినట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్ తెలిపారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శనివారం కేటీఆర్‌ను కలిసి స్వామివారి ప్రసాదాన్ని అందజేసినట్లు ప్రశాంత్ పేర్కొన్నారు. కార్యక్రమంలో చింతల వేంకటేశ్వర్‌రెడ్డి ఉన్నారు.



కేటీఆర్‌కు స్వామివారి ప్రసాదాన్ని అందిస్తున్న బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్

## స్వామివారిని దర్శించుకున్న గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి

యాదగిరిగుట్ట, ఏప్రిల్19 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆయనకు ఘనస్వాగతం పలికి, ప్రసాదం, చిత్రపటాన్ని బహూకరించారు.



గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తికి స్వామివారి చిత్రపటాన్ని అందిస్తున్న ఈఓ భాస్కర్‌రావు

# ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ పార్టీ

- రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు ఉప్పెనలా తరలిరావాలి
- ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

మోటకొండూర్, ఏప్రిల్ 19 : ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా పాతుకుపోయిందని, పార్టీ అధినేత కేసీఆర్ అంటే జనానికి ఎనలేని ప్రేమ ఉందని ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సన్నాహకం కావాలని పార్టీ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య ఆధ్వర్యంలో శనివారం సమావేశం ఏర్పాటు చేయగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతుందని, ప్రభుత్వం భయపడేలా సభకు పార్టీ శ్రేణులు ఉప్పెనలా తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నార్ముల్ మాజీ చైర్మన్ లింగాల శ్రీఖర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పైళ్ల ఇందిరాసత్యనారాయణరెడ్డి, పార్టీ మాజీ మండలాధ్యక్షుడు దూదిపాల రవీందర్‌రెడ్డి, నాయకులు నాయిని రామచంద్రారెడ్డి, పన్నాల అంజిరెడ్డి, బీస కృష్ణంరాజు, ఎండీ బురాన్, భూమండ్ల సుధీర్, ఎగ్గిడి కృష్ణ, అనంతుల జంగారెడ్డి, పన్నాల నవీన్‌రెడ్డి ఉన్నారు.



మోటకొండూర్ : సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, వేదికపై మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్, డీసీసీబీ మాజీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి



వలిగొండ : సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

### కాంగ్రెస్ పాలనపై నమ్మకం పోయింది

- మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్



కాంగ్రెస్ పాలనపై ప్రజలకు నమ్మకం పోయిందని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. ప్రజల సమస్యలు గుర్తించే మాజీ సీఎం కేసీఆర్ వరంగల్‌లో సభను నిర్వహిస్తున్నారని, కేసీఆర్ ప్రసంగాన్ని పార్టీ శ్రేణులు విని జనంలో చర్చించాలని కోరారు. కేసీఆర్ పాలనలోనే బంగారు తెలంగాణ సాధ్యమైందని, రాష్ట్రం కోసం ప్రజల కోసం నిలిచిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని కొనియాడారు. సుమారు 500మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభకు జనం పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

- డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి



ఈ నెల 27న వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభను గులాబీ సైన్యం దండులా కదిలొచ్చి విజయవంతం చేయాలని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ లాంటి ఒక విజన్ ఉన్న నాయకుడిని కోల్పోయామని బాధపడుతున్నారని, రేవంత్‌రెడ్డి పాలనపై 16 నెలల్లోనే వ్యతిరేకత వచ్చిందని ఆరోపించారు. రోజు రోజుకూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు అసూయ చెందుతున్నారని విమర్శించారు. కేసీఆర్ సభకు భారీగా తరలి వచ్చి బీఆర్ఎస్ బలమేంటో చూపించాలని పిలుపునిచ్చారు.

### బీఆర్ఎస్‌తోనే బంగారు భవిష్యత్

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి



బీఆర్ఎస్ పార్టీతోనే ప్రజలకు బంగారు భవిష్యత్ ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి అన్నారు. రజతోత్సవ సభకు నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. సభలో కేసీఆర్ మాట్లాడే మాటలపై గ్రామాల్లో చర్చ పెట్టాలన్నారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

### లక్షలాదిగా తరలి రావాలి

- మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

వలిగొండ, ఏప్రిల్ 19 : ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు లక్షలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సాయిగణేశ్ ఫంక్షన్ హాల్‌లో రజతోత్సవ సభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం సన్నాహక సమావేశం ఏర్పాటు చేయగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మొగుళ్ల శ్రీనివాస్, పార్టీ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్‌రెడ్డి, పనుమటి మమత నరేందర్‌రెడ్డి, ముద్దసాని కిరణ్‌రెడ్డి, కొమిరెల్లి సంజీవరెడ్డి, డేగల పాండరి, పల్సం రమేశ్, మద్దెల మంజుల, అయిటిపాముల ప్రభాకర్, పట్టణాధ్యక్షుడు జానీఅఫ్రోజ్, పల్సం రాజు, పసల అన్నామేరి, స్వర్ణలత పాల్గొన్నారు.

### రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలి : నరహరి

యాదగిరిగుట్ట : ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ పట్టణ సెక్రటరి జనరల్ పాపట్ల నరహరి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణం నుంచి సుమారు 1000 మంది తరలిరావాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం అ మేరకు గోడ పత్రిక ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు సయ్యద్‌బాబా, ఆరే శ్రీధర్‌గౌడ్, అంకం నర్సింహ, దేవపూజ అశోక్, గడ్డం చంద్రం, చిత్తర్ల బాలయ్య, గుండల్లి వెంకటేశ్‌గౌడ్, షేక్ దావూద్, పేరబోయిన సత్యనారాయణ, కాటేకార్ పవన్, బండి వాసు, బాబా, గ్యాదపాక క్రాంతి, కంసాని స్వామి, భక్త కన్నప్ప, ఎస్‌కే నజీర్, గడ్డంమీది రాజాలు పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఆలేరు మండలం కదలి రావాలని పార్టీ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ శనివారం కొలనుపాకలో పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు స్వామి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మన్నె శ్రీధర్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గణేశ్ అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో శనివారం సభను విజయవంతం చేయాలని ఆయన విలేకరుల సమావేశంలో హాజరై కోరారు. రాములు, రామబ్రహ్మచారి, సంగిరాజు పాల్గొన్నారు.

### దండులా కదిలి రావాలి : మల్లేశం

రామన్నపేట : ఈ నెల 27న వరగంల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజోత్సవ సభకు దండులా గులాబీ సైన్యం కదిలి రావాలని పార్టీ మండలాధ్యక్షుడు పోశబోయిన మల్లేశం, మాజీ ఎంపీటీసీ వేమవరపు సుధీర్‌బాబు, మాజీ సర్పంచ్ రేఖయాదయ్య అన్నారు. మండలంలోని జనంపల్లి గ్రామంలో శనివారం పార్టీ నాయకులతో కలిసి వారు చలో వరంగల్ పోస్టర్‌ను ఆవిష్కరించి ప్రధాన కూడళ్లలో అంటించి మాట్లాడారు. నాయకులు బండ ఉపేందర్‌రెడ్డి, నక్క నరేందర్, వంగాల యాదయ్య, బొంత మహాత్మా, నల్ల సైదులు, పోశబోయిన ఆనంద్, వెంకన్న, మల్లయ్య, యాదయ్య, ముత్తయ్య, సత్తయ్య, సంపత్, శేఖర్, నరేశ్, శివ, సాయి, మల్లయ్య, యూసఫ్, గోవర్ధన్ పాల్గొన్నారు.



యాదగిరిగుట్టలో గోడపత్రికను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి



ఆలేరు రూరల్ : కొలనుపాకలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్



బొమ్మలరామారం : సమావేశంలో మాట్లాడుతున్న భువనరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మన్నె శ్రీధర్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గణేశ్

## రైతులకు పరిహారం చెల్లించాలి

- మాజీ ఎమ్మెల్యే సునీతామహేందర్ రెడ్డి

రాజాపేట, ఏప్రిల్ 19 : అకాల వర్షం, పిడుగుపాటుతో రేణుకుంట గ్రామంలో బండి మల్లయ్యకు చెందిన 150 మేకలు, గొర్రెలు మృతి చెందాయి. విషయం తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి మల్లయ్యను పరామర్శించి రూ.10 వేలు ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్, మాజీ జడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్, సందిల భాస్కర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి, వెంకట్రామ్‌రెడ్డి, బూరుగు నర్సిరెడ్డి, కృష్ణ, సంఘీ ఉపేందర్, కిషన్ నాయక్ ఉన్నారు.

### రైతులు అధైర్య పడొద్దు : ప్రభుత్వ విప్ అయిలయ్య

రాజాపేట : మండలంలోని రేణికుంట గ్రామంలో శుక్రవారం రాత్రి అకాల వర్షంతో పిడుగుపాటుతో రైతు బండి మల్లయ్యకు చెందిన 50 గొర్లు, మేకలు మృతి చెందాయి. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య శనివారం రైతును పరామర్శించి, రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు. అనంతరం కలెక్టర్‌కు ఫోన్ చేసి మల్లయ్యను ఆదుకోవాలని కోరారు.

## జడ్జికి సన్మానం

ఆలేరు టౌన్, ఏప్రిల్ 19 : పట్టణానికి చెందిన కళాసికం సుజన హైదరాబాద్‌లోని హైకోర్టు జడ్జిగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తూ మొదటి సారి పట్టణానికి విచ్చేయడంతో ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ పట్టణాధ్యక్షుడు మొరిగాడి వెంకటేశ్వర్లు , ఎంఎస్ విజయ్‌కుమార్, బీజని భాస్కర్, ఫీజికల్ డైరెక్టర్ మాదాసు జోసెఫ్, శ్రీనివాస్, పూల చంద్రకుమార్, యాట సందీప్, రోజా పాల్గొన్నారు.



హైకోర్టు జడ్జి సుజనను సన్మానిస్తున ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య : డీఈఓ

యాదగిరిగుట్ట, ఏప్రిల్19 : ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన, విలువలతో కూడిన విద్య లభిస్తుందని జిల్లా విద్యాధికారి సత్యనారాయణ అన్నారు. మండలంలోని మల్లాపురం ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం, స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా శనివారం పాల్గొని ప్రసంగించారు. పీఎం శ్రీ కింద ఎంపికైన 5 పాఠశాలల్లో మల్లాపురం పాఠశాల కూడా ఉందని, అన్ని సౌకర్యాలతో కూడిన ఉచిత విద్యను విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కసిరెడ్డి కొండల్‌రెడ్డి, జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటన్ శ్రీహరి అయ్యంగార్, మండల విద్యాధికారి శరత్‌యామిని, జి. రాములు, సంధ్య పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : మాట్లాడుతున్న డీఈఓ సత్యనారాయణ

## నేషనల్ ట్యాలెంట్ టెస్టులో తాత్వికకు 5వ ర్యాంకు

అడ్డగూడూర, ఏప్రిల్ 19 : నేషనల్ ట్యాలెంట్ ఎగ్జామినేషన్‌లో మండల కేంద్రానికి చెందిన బాలెంల తాత్విక ఆల్ ఇండియా 5వ ర్యాంకు సాధించినట్లు ఆమె తల్లిదండ్రులు శనివారం విలేకరులకు తెలిపారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో సీ నాప్స్ సంస్థ ప్రతినిధులు ఈ మేరకు శనివారం సన్మానించి అవార్డు అందించారు. కాగా విద్యార్థిని ఎనిమిదో తరగతి చదువుతున్నది.



రవీంద్రభారతిలో తాత్వికను సన్మానిస్తున్న సీ నాప్స్ సంస్థ ప్రతినిధులు

## పాడి రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి : శ్రీశైలం

బొమ్మలరామారం, ఏప్రిల్ 19 : ఈ నెల 24న పట్టణంలోని వైఎస్సార్ గార్డెన్స్‌లో నిర్వహించనున్న పాడి రైతులు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ర్యాకల శ్రీశైలం అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో శనివారం పాడి రైతుల సమావేశం నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో బండల లక్ష్మి శ్రీశైలం, ముద్దం పెంటమ్మ, గాంధీరెడ్డి, మౌనికాసంపత్ పాల్గొన్నారు.



రాష్ట్ర సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు శ్రీశైలం

## యాసంగి ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 19 : యాసంగి పంట కొనుగోలుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నుంచి సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోళ్లపై పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ హాన్‌తో కలిసి శనివారం జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, గ్రామీణ అభివృద్ధి జిల్లా అధికారి నాగిరెడ్డి, సివిల్ సప్లయ్ మేనేజర్ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, సునంద, సబిత పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, అధికారులు

## వయోవృద్ధుల సంక్షేమ చట్టం పోస్టర్ ఆవిష్కరణ

రాజాపేట, ఏప్రిల్ 19 : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం టాస్క ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంక్షేమ చట్టం 2007 నియమావళి, 2011 అంశాలకు సంబంధించిన ఫ్లెక్సీ, పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సం ఘం జిల్లా కౌన్సిలర్ రాపోలు రామచంద్రారెడ్డి, మండలాధ్యక్షుడు దామోదర్, నాయకులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

## ప్రభుత్వ బడుల్లో చేర్పించాలి : హెచ్‌ఎం చంద్రకళ

గుండాల, ఏప్రిల్ 19 : తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని మండల కేంద్ర జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం గంధం చంద్రకళ అన్నారు. మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో శనివారం బడిబాట కార్యక్రమంలో ఆమె హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు గొడుగు బాలరాజు, కృష్ణ, రామకృష్ణ, రవి, భాగ్యలక్ష్మి, ఝాన్సీరాణి, నిజాం ఉన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కొరటికల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం దడిపల్లి వెంకన్న ఆధ్వర్యంలో బడిపాట కార్యక్రమం నిర్వహించారు.

బీబీనగర్ : మండలంలోని మక్తానంతారం, వెంకిర్యాల గ్రామాల్లో హెచ్‌ఎంలు ఎస్‌వి రామరాజు, మంజులాబాయి ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు. ఉపాధ్యాయులు నాగయ్య, సంధ్యారాణి, రమేశ్, ఆల్వ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



గుండాల : మాసాన్‌పల్లిలో బడిబాట

## ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని వినతి

చౌటుప్పల్, ఏప్రిల్ 19 : వర్షానికి ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆదనపు కలెక్టర్ జి. వీరారెడ్డికి వినతి పత్రం అందించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పబ్బు శ్రీకాంత్ గౌడ్, ఎండీ గౌస్‌ఖాన్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

## 25శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి : మున్సిపల్ కమిషనర్

మోత్కూరు, ఏప్రిల్ 19 : ప్రభుత్వం 25 శాతం రాయితీతో కల్పించిన ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కె.సతీశ్‌కుమార్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ వార్డు ఆఫీసర్లతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 30 వరకు 25 శాతం రాయితీకి అవకాశం ఉందని, పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీపీఎస్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## 21న ప్రజావాణి రద్దు

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 19 : ఈ నెల 21న కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ హనుమంతరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ భారతిపై గ్రామాల్లో అవగాహన సదస్సు నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఎస్ఓటీ వైఫల్యంతోనే పేకాట స్థావరాలు : బీఆర్ఎస్

యాదగిరిగుట్ట, ఏప్రిల్19 : ఎస్ఓటీ పోలీసుల వైఫల్యంతోనే యాదగిరిగుట్ట పట్టణంలో పేకాట స్థావరాలు అధికమయ్యాయని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల పట్టణంలో పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించిన ఎస్ఓటీ పోలీసులు కాంగ్రెస్‌కు చెందిన పలువురు ముఖ్యనేతలను అదుపులోకి తీసుకున్నట్లు ఆరోపించారు. వారి వద్ద నుంచి రూ. 5 లక్షలు స్వాధీనం చేసుకుని అధికారికంగా ప్రకటించకపోవడంపై పలు అనుమానాలు ఉన్నట్లు విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఒత్తిడికి తలొగ్గిన ఎస్ఓటీ, పట్టణ పోలీసులు జూదరులను వదిలిపెట్టారనే చర్చ సాగుతున్నట్లు పేర్కొన్నారు. మోటకొండూర్‌లో నిషేధిత పత్తి విత్తనాలను వికారాబాద్ జిల్లాకు చెందిన ఎస్ఓటీ పోలీసులు దాడులు చేస్తే జిల్లాకు చెందిన ఎస్ఓటీ పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పోలీస్ ఇంటెలిజెన్స్, ఎస్ఓటీల వైఫల్యాలు చూస్తుంటే వైఫల్యాలపై అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి: పాండు

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 19 : గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు దాసరి పాండు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం, సీనియర్ నాయకులు రచ్చగోవర్ధన్, రైతు సంఘం మండలాధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, సత్తయ్య, శ్రీశైలం, మల్లయ్య పాల్గొన్నారు.

తుర్కపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్యామహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని ఇబ్రహీంపురం గ్రామంలో శనివారం ఆమె ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.

## అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

మోత్కూరు, ఏప్రిల్ 19 : మున్సిపాలిటీ కేంద్రంలో సర్వే నంబర్ 457లో నిర్మాణం చేసిన అక్రమ వెంచర్‌దారులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కె.సతీశ్‌కుమార్‌కు భూ యజమానులు శనివారం వినతిపత్రం అందించారు. బయ్యని రాజు, పోచం సోమయ్య, ఎస్‌డీ జలీల్, నిలిగొండ కృష్ణ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీగా మాజీ సర్పంచ్

- పెండింగ్ బిల్లులు చెల్లించక పోవడంతో కూలి పనికి..
- కుటుంబ నిర్వహణ కోసం తప్పని కష్టాలు




ఉపాధి హామీ పనులు చేస్తున్న మాజీ సర్పంచ్ విజయ

రాజాపేట, ఏప్రిల్ 19 : మండలంలోని కొండ్రెడ్డిచెరువు మాజీ సర్పంచ్ చెరుకు విజయాకనకయ్య శనివారం ఉపాధి హామీ పథకంలో కూలీగా పనికి వెళ్లారు. గత ప్రభుత్వ పాలనలో కొండ్రెడ్డి చెరువును ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయగా గ్రామస్తులు విజయను సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామాభివృద్ధి కోసం చేసిన అప్పుల్లో ఇంకా రూ.18 లక్షలు బకాయి ఉందని, రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించక పోవడంతో అప్పు భారం మీద పడి ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. చేసేది లేక ఉపాధి హామీ పనులకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు.

## కేటీఆర్‌ను విమర్శిస్తే ఖబడ్దార్

- డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

మోటకొండూర్, ఏప్రిల్ 19 : మాజీ మంత్రి కేటీఆర్‌ను విమర్శించే స్థాయి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు లేదని, మరోసారి విమర్శిస్తే ఖబడ్దార్ అని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. ఆలేరు ఎమ్మెల్యే అయిలయ్యకు కేటీఆర్‌ను విమర్శించే నైతిక హక్కు లేదని, సోయి లేకుండా మాట్లాడి మంత్రి పదవి పొందాలనే అత్యుత్సాహంతోనే ఆయన ఈ విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. భూకబ్జాలకు పాల్పడుతూ నియోజకవర్గ అభివృద్ధి చేతకాక ప్రతిపక్షంపై ఆరోపణ చేయడం సరికాదని మండిపడ్డారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య, నార్మూల్ మాజీ చైర్మన్ లింగాల శ్రీఖర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.



మోటకొండూర్ మండల కేంద్రంలో మాట్లాడుతున్న డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

## స్వయం ఉపాధితోనే ఆర్థికాభివృద్ధి : డీఆర్‌డీఓ నాగిరెడ్డి

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 19 : వృత్తిలో నైపుణ్యం పెంపొందించుకొని, స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి సాధించాలని గ్రామీణ అభివృద్ధి జిల్లా అధికారి టి.నాగిరెడ్డి అన్నారు. మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్ఎస్ఈటీఐ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాల్లో అర్హత గల వారికి అగర్బత్తీల తయారీపై 12 రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఐదో రోజు శనివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు యూనిఫామ్‌లు అందించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఈటీఐ డైరెక్టర్ రఘుపతి, ఎంపీడీఓ రాపర్తి భాస్కర్ గౌడ్, జాబ్స్ జిల్లా మేనేజర్ కేపీ రాజు, ఏపీఓ కృష్ణమూర్తి, ఏపీఎం నీరజ, కోఆర్డినేటర్ శ్రీకాంత్, అభ్యర్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఓ నాగిరెడ్డి

## విద్యార్థి దశలోనే అవరోధాలను ఎదుర్కోవాలి : శ్రీరాములు

చౌటుప్పల్, ఏప్రిల్ 19 : విద్యార్థి దశలోనే అవరోధాలను ధైర్యంతో ఎదుర్కొని ఇతరులకు స్ఫూర్తినిచ్చేలా జీవించాలని ప్రముఖ సాహితవేత్త, వ్యక్తిత్వ వికాస నిపుణుడు బడుగు శ్రీరాములు అన్నారు. పట్టణంలోని బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం కోసం చెలిమి సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన హాజరై మాట్లాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ కే.సరోజనమ్మ, పాలకూర్ల మురళీగౌడ్ పాల్గొన్నారు.